వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 1 సెప్టెంబరు, 2023



## రైతు బంధు అధ్యక్షుడు గోపాలరావు ఆధ్వర్యంలో వృద్ధులకు ప్రతిరోజు బిస్కెట్ చాయ్ పండ్లు

ముస్తాబాద్ ఆగస్టు 31 (వాయిస్ టుడే ప్రతినిధి)రాజన్న సిరిసిల్ల. జిల్లా.. ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామంమోహినికుంట గ్రామంలో రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు గ్రామంలో ఉన్న వృద్ధులకు ప్రతీ రోజు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు రోజు చాయ్ లు బిస్కెట్స్ ఇవ్వడంలి జరుగుతుంది. ఇందులో భాగంగా మోహినికుంట బిఆర్ఎస్.పార్టీ అధ్యక్షుడు నరాయనోజు సతీష్ జన్మదినం సందర్భంగా మోహినికుంట గ్రామంలో ఉన్న వృద్ధులకు స్వీట్ల్ తర్మశా గ్లాసు లు,వృద్ధులకు అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమన్ని స్థాపించి రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు సేవా దృప్పతాన్ని గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్.పార్టీ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు గ్రామ పెద్దలు లింగారెడ్డి .రాజాం రాజేశం ,జంపెల్లి అంజయ్య, కొట్టురి శేఖర్, మోతె పర్శరాములు,మోతె శ్రీనివాస్ వారాల గోపాల్ జంపేల్లి దేవయ్య దోరగొల్ల దేవయ్య శ్రీకాంత్, ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈరోజు వృద్ధులతో నారాయనోజు సతీష్ . సరదాగా ఆహ్లదకరంగా మాట్లాడుతూ వారి యొక్క యోగా క్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సర్పంచ్ కల్వకుంట్ల వనజ గోపాల్ రావు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.




## అన్నకు ప్రేమతో..

వరంగల్: వినూత్న బారీ బీఆర్ఎస్ రాఖీతో అభిమానం చాటుకున్న మహిళలు.. మాజీ కార్పోరేటర్ కేడల పద్మ,పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ ఆద్వర్యంలో 42వ డివిజన్ మహిళలు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. వినూత్నంగా అన్నకు రాఖీ శుభాకాంక్షలు తెలపాలనే ఉద్దేశ్యంతో BRS, KCR, KTR పేర్లతో కూడిన అతిపెద్ద రాఖీని రూపొందించి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు కట్టారు. వారి అభిమానానికి,ప్రేమకు ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేసి శు భాకాంక్షలు తెలిపారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అరూరి

వర్ధన్నపేట: రామారం లోని శ్రీ జగతి గార్డెన్స్ లో జరిగిన హసన్ పర్తి మండలం సీతానాగరం గ్రామానికి చెందిన కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సూదుల రంగారెడ్డి గారి కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బి అర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రక్షా బంధన్ ప్రేమను రాగలకు ప్రతీక

వరంగల్(వాయిస్ టుడే): సమాజంలో రోజు రోజుకు మనుషుల మధ్య ప్రేమానుబంధాలు, కుటుంబ విలువలు తగ్గిపోతున్నాయని రక్షా బంధం తో రక్త సంబంధికులతో పాటు,మానవత్వ సంబందాలు , పెంపొందుతయని రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ రాఖి పండుగ సందర్బంగా అన్నారు. శివనగర్ అయన స్వగృహంలో 33, 34,35, డివిజన్ ల నాయకురాళ్లు పాల్గొని సంతోషంగా అయన కు రాఖీలు కట్టి రాఖీ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో అనిత, సౌమ్య,రావుల విజయ రాంచందర్, సుమిత్ర, ముత్తినేని కవిత, స్వర్గం భాగ్యక్క అంజక్క, భవాని, లక్ష్మి, రాధిక,తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ సంబరాలు జరుపుకున్న అన్నా చెల్లెలు

### అండర్ రైల్వే గేట్‌లో రక్షాబంధన్ వేడుకలు



వరంగల్ (వాయిస్ టుడే): అన్నయ్య కలలే పండేను చెల్లాయి మనసే నిండెను అనుకుంటూ అన్నా చెల్లెలు ఒకరికొకరు అనురాగం ఆప్యాయతను కలబోసుకుని రక్షాబంధన్ పర్వదినన్ని నగరంలోని అండర్ రైల్వే గేట్ ఏరియా శివనగర్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకున్నారు. రక్షాబంధన్ అంటే తోబుట్టువులకు ఎల్లవేళలా తోడు నీడగా ఉంటానని అన్నయ్యలు అభయమిచ్చే పర్వదినం రక్షాబంధన్. వివిధ ప్రాంతాలకు వెళ్లిన తోబోట్టువులు రక్షాబంధన్ రోజు తమ సోదరుల ఇండ్లకు విచ్చేసి రాఖీ కట్టి మిఠాయి తినిపించి అనుబంధాలను నెమరు వేసుకున్నారు. అందరూ తల్లిదండ్రుల ఇండ్లలో కలుసుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని కుశలక్షేమ సమాచారాలు పరస్పరం సంభాషించుకుని తల్లిదండ్రుల కండ్ల ముందర కన్నుల పండుగగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకున్నారు. నగరం నుండి వేరే ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నవారు రక్షాబంధన్ రోజు తమ స్వగృహాలకు చేరుకొని తోబుట్టులతో కలిసి ఆనందోత్సవాల మధ్యన రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకున్నారు.

# రక్షాబంధన్ వేడుకలు సోదర భావానికి ప్రతీకగా నిలుస్తతాయీ

**నీవు నాకు రక్షా.. నేను నీకు రక్షా**
**మనమిద్దరం దేశానికి, ధర్మానికి రక్షా.**

**మహిళ సోదరీమణులకు**
**ఉచిత ఆటో ప్రయాణం ఏర్పాటు.**

**బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**





హనుమకొండ (వాయిస్ టు డే): బిజెపి మహిళ మోర్చ హనుమకొండ జిల్లా వారి అధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు. రక్షాబంధన్ వేడుకలు సోదర భావానికి ప్రతిగా నిలుస్తాయని, తమ సోదరుల రక్షణ కోసం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం అనవాయితీగా వస్తుందని, నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనం ఇద్దరం దేశానికి ధర్మానికి రక్ష అంటూ ఈ యొక్క రక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు.

హనుమకొండ చౌరస్తాలో బిజెపి హనుమకొండ జిల్లా మహిళ మోర్చ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా రావు పద్మ మరియు మహిళ మోర్చ నాయకులు కార్యకర్తలు వీధులలో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు, ఆటో డ్రైవర్లకు, రోజువారి కూలీలకు, మరియు విధి వ్యాపారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సోదరులు రక్షణ కోసం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం అనవాయితీగా వస్తుందన్నారు. అన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్ల ఆప్యాయత ప్రేమానురాగాలకు ప్రతికగా నిలిచే రాఖీ పండగ వేడుకలను ఈ విధంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు. రాఖీ అంటే రక్షణ బంధం అని ఒకరి క్షేమాన్ని మరొకరు కోరుకుంటూ కుటుంబ బంధాలను మరింత బలపరుచుకుంటు రక్షా బంధన్ వేడుకలు నిర్వహించుకుంటామని రావు పద్మ అన్నారు. అదే విధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా దూర ప్రాంతాల నుండి వచ్చే మహిళా సోదరీమణులకు వారి యొక్క గమ్యస్థానాలకు చేరవేసేందుకు కాజీపేట రైల్వే స్టేషన్, హనుమకొండ బస్టాండ్, మరియు పెట్రోల్ బంక్ వద్ద ఉచిత ఆటోలు ఏర్పాటు చేయడం జరిగిందని రావు పద్మ తెలియజేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తోపుచెర్ల అర్చన మధుసూధన్, అధికార ప్రతినిధి గంట దేవేందర్ రెడ్డి, 8వ డివిజన్ అధ్యక్షులు గొనెల అనురాధ, మహిళ మోర్చ నాయకులు పద్మ, తులసి, శ్రీదేవి, మంజుల, మాధవి, సులోచన, విజయ, ధనలక్ష్మి, నదియా, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## సాగర నీటిని విడుదల చేయాలి: కాసర్ల రాజేష్



మునగాల 31 ఆగస్టు (వాయిస్ టుడే ) సాగర్ జలాశయం నుంచి నీటిని తక్షణమే విడుదల చేయాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కాసర్ల రాజేష్ అన్నారు. మండల కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు .ఆగస్టు నెల పూర్తైన నేటికీ సాగర్ నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు వేసిన పంటకు నీరు లేక పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే 24 గంటల కరెంటు ఇవ్వడంతో భూగర్భ జలాలు త్వరగా అడుగంటి పోయి నీరు అందక మోటార్లు త్వరగా కాలిపోతున్నాయని అన్నారు. దీంతో రైతులకు అధిక భారంఅవుతుందన్నారు. ఇప్పటికే రైతులు సగం పెట్టుబడి పెట్టి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఎలాగైనా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.



జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా స్మార్ట్ రోడ్ స్వీపింగ్ మెషిన్ తో రోడ్ లు బాగు చేస్తున్న పారిశుధ్య కార్మికులు. అన్నీ రంగాల్లో అభివృద్ధిలో భాగంగా జమ్మకుంట మున్సిపాలిటీ లో రాత్రి వేళల్లో అన్ని రహదారులు పరిశుభ్రంగా ఉండడానికి గౌరవ చైర్మన్ మరియు కమిషనర్ ఆదేశాల మేరకు పనులు చేపడుతున్న కార్మికులు.

# వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని బంధాలను గుర్తుచేసే మధుర బంధమే రక్షాబంధన్

## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ (వాయిస్ టు డే) రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది వినయ్ భాస్కర్ తోబుట్టువుల, బీఆర్ఎస్ పార్టీ మహిళలు,మల్లికంబా మనోవికాస కేంద్రం మరియు బాల సదనం చిన్నారులు చీఫ్ విప్ వినయ్ భాస్కర్ కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం చీఫ్ విప్ మాట్లాడుతూ. తోడబుట్టిన అన్నా చెల్లెల్లు అక్కా తమ్ముల్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ బంధన్ (రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీల పండుగ తెలియజేస్తుంది. భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుంది. రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనది. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెల్లు ఆకాంక్షిస్తారు. మానవ సంబంధాలను, కుటుంబ అనుబంధాలను మరింతగా బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాచరణ కొనసాగుతోంది. మానవీయ పాలనే లక్ష్యంగా అమలు చేస్తున్న పలు పథకాలు వృద్దులు తదితర రక్షణ అవసరమైన వర్గాలకు భరోసానందిస్తున్నాయన్నారు. సంపదను సృష్టించి సకలజనులకు పంచుతూ కొనసాగుతున్న ప్రగతి ప్రస్థానం రాష్ట్ర ప్రజల నడుమ సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తూ, సహోదర భావాన్ని పెంచుతున్నది. అనేక పథకాలను అమలు చేస్తూ, మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసానందిస్తూ, పెద్దన్నలా రక్షణగా నిలిచిందని. ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, విజయ ప్రస్థానాన్ని సాగిస్తూ, దేశానికే దిక్సూచిగా నిలిచారు. రాఖీ పండుగను ప్రజలంతా ప్రేమానురాగాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## ధనియాకుల లక్ష్మమ్మ మరణం పార్టీకి తీరని లోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట, ఆగస్టు 31(వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి) సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు నాగులపాటి అన్నారం మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారంహైదరాబాద్ లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ధనియాకుల లక్ష్మమ్మ గుండె పోటుతో మధ్యాహ్నం రెండు గంటలకు మరణించారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలోనిసిపిఎం కార్యాలయంలో లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్ పహాడ్ మండలం నాగలపాటి అన్నారం గ్రామంలో భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా జరిగినటువంటి అనేక పోరాటాలలోతన భర్త గురువయ్యతోపాటు లక్ష్మమ్మ చాలా చైతన్యంతో పనిచేసిందని అన్నారు. గ్రామంలో జరిగినటువంటి పెత్తందారుల దాడుల్లో, అనేక నిర్బంధాలలో గురువయ్య తో పాటుగా లక్ష్మమ్మ కూడా నిలబడి పని చేసిందన్నారు. ధనియాకుల లక్ష్మమ్మ గ్రామ సర్పంచ్ గా గెలిచి గ్రామంలో పేదలవాడలో అభివృద్ధి చేయడానికి అనేక కృషి చేశారని అన్నారు.

## హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నాం ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

### టిఎస్ యుటిఎఫ్. జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

కోదాడ, ఆగస్టు31 (వాయిస్ టుడే ప్రతినిధి ) ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ పై గత ఏడు నెలలుగా కొనసాగుతున్న స్టేను హైకోర్టు ఎత్తివేయడాన్ని టిఎస్ యుటిఎఫ్ స్వాగతిస్తుందని టీఎస్ యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు గురువారం కోదాడ లో ఒక ప్రకటన లో పేర్కొన్నారు. గుర్తింపు సంఘాల రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక పాయింట్లను తాత్కాలికంగా తొలగిస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను గౌరవిస్తున్నామన్నారు. ఎనిమిదేళ్ళుగా పదోన్నతులు, ఐదేళ్ళుగా బదిలీలు జరగక వేలాది పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తీరని నష్టం జరిగిందన్నారు. ఇప్పటికే తీవ్రమైన జాప్యం జరిగినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ ప్రకటించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు



కోదాడ, ఆగస్టు31 (వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి) అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల అనురాగాలకు ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు నివాసం లో రాఖీ వేడుకలు నిర్వహించి మాట్లాడారు. మహిళలకు తోబుట్టువుల మాదిరిగా అండగా ఉండాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు పలువురు మహిళలు కాంగ్రెస్ నాయకులకు హారతులు ఇచ్చి రాఖీలు కట్టారు. పట్టణ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో బొడ్రాయి పున ప్రతిష్ట లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కర్రీ శివ సుబ్బారావు, చింతకుంట్ల మంగమణి, కోటిరెడ్డి, బాల్ రెడ్డి, మాతంగి బసవయ్య, బాగ్దాద్ ,రవి నాయక్ మహిళలు పాల్గొన్నారు.

## వాయిల సింగారం ఊర చెరువునుండి అక్రమంగా నీళ్లు తొలగింపు పట్టించుకోని అధికారులు

కోదాడ /అనంతగిరి :ఆగస్టు 31(వాయిస్ టుడే ) అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామ ఊర చెరువు నుండి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అలుగుపై ఉన్నటువంటి రెండు షట్టర్లు ఐదు అడుగుల మేర లేపి నీటిని వృధాగా కిందికి వదిలినారు . ఈ ఊర చెరువు 14 లో అడుగుల నీళ్లు పైన ఉన్నవి ఇలా అక్రమంగా నీళ్లు తొలగించడం వలన రెండు మూడు రోజుల్లో చెరువు ఖాళీ అయ్యే పరిస్థితి వచ్చింది. ఈ ఊర చెరువు నుండి లోగడఅక్రమంగా నీళ్లు తొలగించి చాపలు పట్టుటకు ప్రయత్నం చేసినారు అధికారులు వెంటనే వచ్చి షట్టర్లు ముగించినారు కానీ రెండు రోజుల నుండి షట్టర్లను ఐదు అడుగుల మేర లేపి నీటిని వృధాగా కిందికి పోవుచున్నవి ఈ ఊర చెరువు వలన సుమారు 20 గ్రాముల పశుపక్షాదులు నీటి కొరకు ఈ చెరువును ఆశ్రయిస్తున్నాయి ఈ చెరువులో నీళ్లు ఉండటం వలన గ్రామాలలో మంచినీటి సమస్య చాలా వరకు ఉత్పన్నం కాలేదు. గ్రౌండ్ వాటర్ లెవెల్ చాలా పెరిగినవి. ఈ చెరువు కింద సుమారు 400 ఎకరాలు ఒరిసాగు అవుతున్నది కొంతమంది కావాలని చేపలు పట్టుటకు నీటిని తొలగిస్తున్నారు. దయచేసి సంబంధిత అధికారులు షట్టర్లు మూయించి వెంటనే నీటిని నిలుపుదయాలని అక్రమంగా నీటిని తొలగిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామ, ప్రజలుకోరుచున్నారు